

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం
27 మే 2025 పేజీలు : 08





### కాకాణి కేరళలో బాడీ మసాజ్ చేయించుకుంటూ..

# దొరికిపోయాడంట




- గోవర్ధన్ రెడ్డి ప్రమేయం లేకుండానే అక్రమ మైనింగ్ జరిగిందని వైసీపీ నేతలు చెబుతారా..
- టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అమాయకులపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేయించాడు.. జర్నలిస్టులను కూడా వదిలిపెట్టలేదు
- ఐదేళ్లూ లెక్కకు మించి పాపాలు చేశాడు.. ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నాడు
- పొదలకూరులో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేరళలో పోలీసులకు చిక్కా డని సాక్షి పత్రికలో చదివానని, కేరళలో సేద తీర్చుకుంటుంటే పోలీసులు అరెస్ట్ చేశారంట అంటూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పొదలకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. కాకాణి కేరళలో ఒక బాడీ మసాజ్ సెంటర్‌లో దొరికాడని సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోందని, ఇప్పటి వరకు 55 రోజులుగా అజ్ఞాతవాసంలో ఉన్నారన్నారు. ఈ రోజు నుంచి జైలు వాసం గడపబోతున్నాడ న్నారు. గోవర్ధన్ రెడ్డిపై పోలీసులు అక్రమ కేసు బనాయించారంటూ వైసీపీ నేతలు తెగ బాధపడిపోతున్నారన్నారు. కాకాణికి సంబంధం లేకుండా వరదాపురం రుస్తుం నుంచి 60 వేల టన్నుల క్వార్జ్ తరలిపోయిందా అని, మొగళ్లూరు, దేగపూడిలో అక్రమ మైనింగ్, తోడేరులో డంపింగ్ గోవర్ధన్ రెడ్డికి తెలియకుండానే జరిగాయా అని ప్రశ్నించారు. మంత్రిగా వ్యవహరించిన కాకాణి ప్రమేయం లేకుండా ఆయన సొంత మండలం పొదలకూరులో ఇల్లీగల్ మైనింగ్, డంపింగ్ జరిగాయా.. జీపీఎస్ లొకేషన్ ఆధారంగా పక్కా ఆధారాలతో అక్రమ మైనింగ్ గుట్టు రట్టు చేశామని, భారీ యంత్రాలు, పేలుడు పదార్ధాలు, డంపర్లను మీడియాకు చూపించామన్నారు. కలెక్టర్, ఎస్పీ నుంచి సీఎస్, డీజీపీ వరకు, చివరకు ప్రధాన మంత్రికి కూడా ఆధారాలతో సహా ఫిర్యాదులు పంపామన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయం స్పందించిన తర్వాత వరదాపురంలో మైనింగ్ ఆగిందని, ఇవన్నీ అబద్ధమని వైసీపీ నాయకులు చెబుతారా అని ప్రశ్నించారు. ప్రత్యక్ష సాక్ష్యాలు, పక్కా ఆధారాలతో నమోదు చేసిన కేసులో ఈరోజు కాకాణి ముద్దాయిగా ఉన్నాడన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గోవర్ధన్ రెడ్డి సాగించిన అరాచకాల్లో ఈ అక్రమ మైనింగ్ దందా ఒక భాగం మాత్రమేనని, 2014 నుంచే కాకాణి గోవర్ధన్ రెడ్డి నేరాలు - ఘోరాలు, దందాలు కొనసాగుతున్నాయన్నారు. 2019లో వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత కాకాణి అవినీతి, అరాచకాలు, దందాలకు అంతే లేకుండా పోయిందన్నారు. చేసిన పాపాలకు ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నాడన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక మందిపై తప్పుడు కేసులు బనాయించి రోజుల తరబడి జైల్లో పెట్టించాడని, చివరకు జర్నలిస్టులను కూడా వదిలిపెట్టకుండా జైలుకు పంపించాడన్నారు. ఆ రోజు జైళ్లలో మగ్గిపోయిన వారికి కుటుంబాలు లేవా.. భార్యాపిల్లలు లేరా.. నాపై 18 అక్రమ కేసులు పెట్టించాడని, మా పార్టీ నాయకులను అక్రమ కేసులతో వేధించాడని, ఆస్తులను ధ్వంసం చేయించాడన్నారు. కోడూరులో రొయ్యల గుంతలు ధ్వంసం చేయించి రూ.1.50 కోట్ల విలువైన రొయ్యలను సముద్రంలోకి వదిలిపెట్టించాడని, కంటేపల్లిలో సెల్‌ఫోన్ టవర్లు, చెముడు గుంటలో లారీ కాటా కూలగొట్టించాడని, నల్లబాళెంలో పైపులైన్లు ధ్వంసం చేయించి 15 ఎకరాల సంపంగి తోటల్ని బీడు పెట్టించాడని, పొదలకూరులో దుకాణాల ముందు పట్టలు వేసు కున్నారని 16 మంది ఆర్యవైశ్యులను 14 రోజులు జైలులో పెట్టించాడన్నారు. కాకాణి సాగించిన భూదందాకు అండగా నిలిచిన ముగ్గురు తహసీల్దార్లు, 10 మందికి పైగా రెవెన్యూ సిబ్బంది సస్పెండ్ అయ్యారని, వేలాది ఎకరాల భూముల రికార్డులు మారిపోయాయ న్నారు. ఒక్క సర్వేపల్లిలో తప్ప జిల్లాలోని మరే నియోజకవర్గంలో ఈ స్థాయిలో అరాచకాలు జరగలేదని, తప్పుడు పనులు చేసి జైలుకు పోతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిపై వైసీపీ నేతలు సానుభూతి చూపడం దురదృష్టకరం అన్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడాడు.. తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఘోరమైన భాషతో దూషించాడన్నారు. నేను మత్తు పదార్థాలు తీసుకుంటానంట.. క్లబ్బుల్లో కూర్చుంటానంట.. వళ్లు కొవ్వెక్కిపోయి నా గురించి చాలా దారుణంగా మాట్లాడాడన్నారు. ఒకటికి రెండుసార్లు బేరియాట్రిక్ సర్జరీలు చేయించుకుని వంటికి పట్టిన కొవ్వు తీయించుకున్నా పూర్తిగా కరగలేదన్నారు. ఇప్పుడు ఆ కేరళలో కొవ్వు తగ్గించుకునే ప్రయత్నం చేసి పోలీసులకు దొరికిపోయాడన్నారు. దేవాలయాలు లాంటి న్యాయస్థానాలున్నాయి.. ఎవరు తప్పు చేసినా శిక్షిస్తాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు.

## కాకాణికి 14 రోజులు రిమాండ్

### నెల్లూరు సెంటర్ జైలుకు తరలింపు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి సోమవారం వెంకటగిరి కోర్ట్‌లో హాజరు పరిచారు. దాదాపు 55 రోజుల మాజీ మంత్రి కాకాణి దాగుడు మూతలకు పోలీసులు ఎండ్‌కార్డు పలికారు. బెంగళూరులోని రిసార్ట్‌లో మాజీ మంత్రి కాకాణి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. మంత్రిగా అధికార దర్పాన్ని అనుభవించిన కాకాని గోవర్ధన్ సాధారణ ఖైదీగానే నెల్లూరు జిల్లా సెంట్రల్ జైల్లో గడపనున్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని మదనపల్లి పోలీసులు బెంగళూరు సమీపంలో అరెస్టు చేసి నెల్లూరుకు తీసుకొచ్చారు. రాత్రంతా చేముడు గుంటలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహించి వెంకటగిరి కోర్టుకి తరలించారు. బెయిల్ మంజూరు చేయాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి తరఫున లాయర్లు వాదించినప్పటికీ కేసు తీవ్రత దృష్ట్యా కాకాణి గోవర్ధన్ రెడ్డికి వచ్చేనెల 9 వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దీంతో ఆయన్ని తిరిగి నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలుకు తరలించారు. గత ప్రభుత్వంలో కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో పొదలకూరు మండలం వరదాపురంలోని రస్తుం మైన్స్‌లో 230 కోట్ల విలువైన క్వార్జ్‌ని అక్రమంగా రవాణా చేశారని అభియోగాల నేపథ్యంలో కాకాణిపై పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి ఏ4గా చేర్చారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయనకి న్యాయస్థానాల్లో ఊరట దక్కలేదు. దీంతో 55 రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చివరికి బెంగళూరు సమీపంలో ఆదివారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. వెంకటగిరి మ్యాజిస్ట్రేట్ ముందు కాకాణి గోవర్ధన్ రెడ్డిని హాజరు పరచగా.. 14 రోజులపాటు రిమాండ్ విధిస్తూ వెంకటగిరి న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అనారోగ్య సమస్యల కారణంగా తనకు జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలంటూ కాకాణి వేసిన పిటిషన్‌ని న్యాయమూర్తి హోల్డ్‌లో పెట్టారు. అయితే కాకాణిని కస్టడీలోకి తీసుకునేందుకు పోలీసులు పిటిషన్ వేసే ఆలోచనలో పోలీసులు ఉన్నట్టు తెలుస్తోంది.

# అక్రమ కేసుల విషయంలో టీడీపీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

### ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అక్రమ కేసుల విషయంలో టీడీపీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నెల్లూరు సీటీ వైసీపీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని వెంకటగిరి అరెస్ట్ చేయడంతో ఆయన అక్కడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అబద్ధపు స్టేట్‌మెంట్ ఆధారంగా మైనింగ్ విషయంలో పోలీసులు గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేశారన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన కేసు ఒక ఫాల్స్ కేసు అన్నారు. ఇదే మైనింగ్ విషయంలో వైసీపీ ప్రభుత్వంలో ఆరోపణలు వస్తే.. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు విచారణ జరిపి, అలాంటిదేమీ లేదని తేల్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గోవర్ధన్ రెడ్డిని నిర్బంధించాలనే ఒకే ఒక్క ఉద్దేశంతో ఈ ఫాల్స్ కేసు నమోదు చేశారని మండిపడ్డారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డితో పాటు మరో ఇద్దరిపై కూడా అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ఎవరో ఒకరి వద్ద అబద్ధపు స్టేట్‌మెంట్ రికార్డు చేసి దాని ఆధారంగా కాకాణిపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఇది ముమ్మాటికీ అక్రమ కేసు అని, ఈ కేసుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు కూడా లేవన్నారు. ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఏ-4గా చేర్చి కూటమి నేతలు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం కాకాణిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసి కూటమి నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు వారిని ఎక్కడ అరెస్టు చేశారు.. ఎప్పుడు తీసుకువచ్చారన్న కనీస సమాచారాన్ని ఇప్పటి వరకు ప్రజలకు కానీ, మీడియాకు కానీ తెలియజేయకపోవడం చట్ట విరుద్ధమన్నారు. మాజీ మంత్రిగా, ఎమ్మెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన వ్యక్తిని ఈవిధంగా నిర్బంధించడం దుర్మార్గం అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ కనుసన్నల్లో సైదాపురంలో అడ్డగోలుగా మైనింగ్ జరుగుతున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ విధంగా ప్రతిపక్ష పార్టీ నేతలను అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. చిన్న చిన్న నాయకులు చేసిన తప్పులకు ఇప్పుడున్న మంత్రులను, ఎమ్మెల్యేలను అరెస్టు చేయాలని భావిస్తే.. ఒక్కరు కూడా బయట తిరగలేరని హెచ్చరించారు. అక్రమ అరెస్టుల విషసంస్కృతి ఎన్నడూ లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ విష సంస్కృతిని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఇలాంటి రాజకీయాలు చేస్తే, రాజకీయాలకు రావాలి.. సేవ చేయాలి.. అనేవారికి ఎలాంటి సంకేతాలు వెళ్తాయో అర్థం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దాచుకోవడం.. దాచుకోవడమే పరిపాటిగా మారిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అక్రమ కేసులకు భయపడదని, వాటన్నింటిని చట్టబద్ధంగా ఎదుర్కొంటామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వాళ్ళు రోడ్ల మీదకు వస్తే నిలదీసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా.. జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని ఇప్పటికే మా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు ఇచ్చారని, అందుకు అనుగుణంగా జూన్ 4వ తేదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయని తెలిపారు. ఇదే ధోరణిలో తెలుగుదేశం పార్టీ వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ప్రజలే ఆ పార్టీకి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమిళనాడు సీఎంను చూసి నేర్చుకోవాలని ఏపీ సీఎంకి హితువు

### ఆర్‌పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో ఎండియు వ్యవస్థ రేషన్ సప్లై చేసే వాహనాలను ఆపివేయడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలోని బోసుబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు ఎండియు, ఆర్‌పిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సోమవారం నిర్వహించారు. అనంతరం ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు ఎండియు నేతలు కలెక్టర్ ఓ ఆనంద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలో పేదలకు ఎండియు వ్యవస్థ ఇంటింటికి రేషన్ సప్లై చేసే వాహనాలను నిలిపివేయడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిరుపేదలకు ముసలి ముతక వంటి ఎందరో ఇబ్బందులు ఎదుర్కొంటారని, రేషన్ సప్లై చేసే 18500 వాహనదారుల కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, రేషన్ వాహనదారులకు 2027 వరకు ఇచ్చిన అగ్రిమెంటును యధావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ వారి రాష్ట్ర గత ప్రభుత్వ పథకాలు ఏమి నిర్వీర్యం చేయకుండా ప్రజలకు అందిస్తున్నారని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని చూసి మన ముఖ్యమంత్రి నేర్చుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే.. పేదలకు, రేషన్ సప్లై చేసే వాహనదారుల 18500 కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా అండగా నిలబడి పెద్ద ఎత్తున ఆర్‌పిఐ పార్టీ పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టపు రంగారావు ఉపాధ్యక్షులు కొత్తల మధుసూదన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నంబూరు గణేష్ కోవూరు సురేష్ ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దక్కా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రా గురించి ప్రజలకు అవగాహన



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం గురించి డాక్టర్ వి.కరుణాకర్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందరు జూన్ 21న జరిగె యోగా డేలో అందరు పాల్గొనెలా ఉత్సాహపరుస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ హెమియో వైద్యశాలలో వచ్చిన వారందరికి యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ఏలా చెసుకొవాలో అలానే యోగా ఆవశ్యకతను గురించి వివరిస్తున్నారు. కోందరి రిజిస్ట్రేషన్లను కూడా చెస్తున్నారు. అనారోగ్యంగా ఉన్నవారె కాదు, ఆరోగ్యవంతులు కూడా యోగా చేయాల్సిన అవసరాన్ని వివరించారు. యోగ అనెది ఓక భిన్నమైన విధానం మానశికంగాను, శారీరకంగా ధృడంగా ఉండేలా చెస్తుంది యోగాను దైనందిక జీవతంలో దినచర్యగా పాటించాలని అందరికి అనగా వచ్చె జనరెషన్స్‌కి దాని ఆవశ్యకత గురించి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్య కార్యాచరణలో భాగంగా గ్రామ, మండల లెవల్లో జరుగుతున్న యోగా కార్యక్రమ వివరాలు తెలుసుకునెదానికి ఈరోజు కోవురు మండల అధికారి శ్రీహరిని సీనియర్ ఆయుర్వేద మెడికల్ ఆఫిసర్ కోవురు డా గంగాధర్‌తో కలిసి తెలుసుకోవడం జరిగింది. రెపటి నుండి షెడ్యులు ప్రకారం ఆయుష్ డిపార్ట్ మెంట్ ప్రతినిధిగా పాల్గొంటానని చెప్పారు ప్రజలు అందరు ఈ యోగా డేలో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు ప్రభుత్వ హెూమియోవైద్యశాల పరిదిలోని యోగ శిక్షుకులతోకూడ శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైద్య శిబ్బంది వెంకటెశ్వర్లు, జ్యోతి శ్రీహరి, డా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆధార్ అవస్థలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆధార్ కార్డుల్లో చేర్పులు, మార్పుల కోసం ప్రజలు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. మండలంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రం తప్ప మరెక్కడా అందుబాటులోకి లేకపోవడంతో ప్రజలు చేర్పులు, మార్పుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. మ రోవైపు సర్వర్ సమస్య అధికంగా ఉండడంతో రోజంతా పిల్లలతో అక్కడే ఉండాల్సి వస్తుందని వాపోతున్నారు. దీ నికితోడు సీతారామపురం, వరికుంటపాడు. దుత్తలూరు మండలాల్లో అరకొర సచివాలయాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నా అవి సక్రమంగా పని చేయడంలేదని ఆయా మండలాల వారు సైతం జీఎస్ఎన్ఎల్ కేంద్రానికే వస్తు డడంతో సమస్య జకలంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అన్ని మండలాల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

### మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా సుంకర, తూమాటి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడుగా వాసిలికి చెందిన సుంకర పెంచలచౌదరి, మండల ప్రధానకార్యదర్శిగా బట్టేపాడు ఎంపిటిసి మెంబర్ తూమాటి శశిధర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈమేరకు నూతన కార్యక్రమాన్ని రాష్ట్రదేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారికంగా ధృవీకరించి విడుదలచేశారు. అధ్యక్షుడుగా సుంకర పెంచలచౌదరి, ప్రధానకార్యదర్శిగా తూమాటి శశిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడుగా ఆరవేడుకు చెందిన పేర్నాటి మాల్యాద్రిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా కనుపూరుపల్లికి చెందిన మాజీ ఎంపిటిసి మెంబర్ దామినేని పెంచలనరశింహులునాయుడు, ఎర్రబల్లికి చెందిన ఉలవ ఖాజావలి, రావులకొల్లుకు చెందిన మాజీ సర్పంచ్ రామిరెడ్డి మోహన్‌రెడ్డి, కార్యదర్శులుగా రామస్వామిపల్లికి చెందిన మెంతెం విష్ణువర్ధన్‌రెడ్డి, నల్లపురెడ్డిపల్లికి చెందిన షేక్ హజరత్‌బాబు, నువ్వురుపాడుకు చెందిన దేవరపాటి శ్రీనివాసులు, కోశాధికారిగా కరటంపాడుకు చెందిన మాజీ ఉపసర్పంచ్ మహ్మద్ హనీఫ్‌లను ఎంపికచేశారు. వారంతా ఈ ఎంపికకు ఆశీస్సులందజేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందించారు.

## జనసేన సభ్యత్వకార్డుల పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో జనసేన పార్టీ సభ్యత్వ కార్డులను జనసేన యువ నాయకుడు గవ్వల వెంకీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ రాష్ట్ర నాయకులు బోగినేని కాశీ రావు మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జరిపించామన్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు కార్యకర్తలు ముందుండాలన్నారు. జనసేన కార్యకర్తలు అందరూ జనసైనికులు లాగా పనిచేయాలని సూచించారు.

## ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయితీ బస్టాండ్ సమీపంలో ఆటో ఢీకొని ఓవ్యక్తి గాయపడిన సంఘటన సోమవారు జరిగింది. వివరాలిలావున్నాయి.. మండలంలోని కొండాయపాలెం పంచాయితీ వీరారెడ్డిపల్లెకు చెందిన వీరారెడ్డి పని సమిత్తం ఉదయగిరి వచ్చి పంచాయతీ బస్టాండ్లో వున్నాడు. అదే సమయంలో దుర్గంపల్లెకు చెందిన ఓ ఆటోడ్రైవర్ మద్యం మత్తులో వేగంగా వచ్చి విరా రెడ్డిని డీ కొన్నాడు. ఈఘటనలో వీరారెడ్డికి ఎడమ కాలుకు తీవ్ర గాయమైంది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి అబోను అటో డ్రైవరును స్టేషన్కు తరలించారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం వైద్య శాలకు తరలించారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన ఇందుకూరుపేట మండలంలో చోటుచేసుకుంది. గతరాత్రి ఈదురుగాలులు, వానతో నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం పంచాయితీ వెంకురెడ్డి కాలనీలో గత రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్థానికులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా విద్యుత్ పై అవగాహన లేని స్థానికుడైన పులి మురళి (32)ని విద్యుత్ మరమ్మత్తులు కోసం కరెంటు స్తంభం ఎక్కమని విద్యుత్ నిలుపుదల చేశారు, కొన్ని నిమిషాల వ్యవధిలో వెంటనే విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి అచేతనంగా మారాడు. వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మురళి మృతి పట్ల భార్య పిల్లలు కుటుంబ సభ్యులు స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. బుద్ధుడు భార్య పిల్లలు అరణ్య రోదన చెందుతున్నారు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు. ఏది ఏమైనా 32 సంవత్సరాలు వయసులో కుటుంబానికి అండగా ఉండాల్సిన వ్యక్తి విద్యుత్ షాక్‌తో మరణించడం పట్ల ఆ కుటుంబం శోకసముద్రంలో నిండిపోయింది. ఈ ఘటనపై ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# భూగర్భ డ్రైను కనెక్షన్లను వేగవంతం చేయండి : కమిషనర్

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరవ్యాప్తంగా జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ ఇంటింటి కనెక్షన్ల, వాటర్ సప్లయ్ పనులను వేగవంతం చేసి, కాలుష్యరహిత నెల్లూరు నగరానికై తోడ్పడాలని కమిషనర్ వైఓ నందన్ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 8వ డివిజన్ నవాబుపేట, కుసుమ హరిజనవాడ, యనమలపాలెం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ, వాటర్ సప్లయ్ ఇంటింటి కనెక్షన్ల పనులను కమిషనర్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ ఆలోచనల మేరకు ప్రజలపై భారం పడకుండా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లను కేవలం ఒక్క రూపాయికే అందిస్తున్నామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ ఇంటింటి కనెక్షన్లను నిర్దేశించిన ప్రతిరోజూ లక్ష్యాలను ఎల్ అండ్ టి, మెగా సంస్థ ప్రతినిధులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా నగరవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించగలమని కమిషనర్ తెలియజేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విధానంతో దోమలు లేని పర్యావరణహితమైన సుందర నగరాన్ని నిర్మించుకోగలమని కమిషనర్ తెలిపారు. అనంతరం స్థానిక 1వ డివిజన్ కోడూరుపాడు, కల్తీ కాలనీ తదితర ప్రాంతాలలో



జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులు, డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు, డ్రైన్ కాలువలు, సిసి రోడ్ల నిర్మాణం పనులను కమిషనర్ తనిఖీ చేశారు. 2వ డివిజనులోని అల్లీపురం డంపింగ్ యార్డును కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న పూర్వ విద్యార్థులు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** తోటపల్లి గూడూరు మండలం చెన్నపల్లి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గత 20 సంవత్సరాలుగా చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలు నెమరేసుకుంటూ క్రికెట్ పోటీలు నిర్వహించి తమ ఆనందాలను పంచుకున్నారు. రెండు టీములుగా ఏర్పడి ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రికెట్ పోటీలలో రెట్టింపైన ఉత్సాహంతో ఉల్లాసంగా గడిపారు కోడూరుకు చెందిన షేక్ అబూబాకర్ చెన్నపల్లి పాలెంకు చెందిన ఊటుకూరు శ్రీనివాసులు కొత్తకోడూరుకు చెందిన కావల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి క్రికెట్ పోటీలలో పాల్గొన్నారు ఇరువురు ఒక్కొక్క మ్యాచ్ గెలిచి కేరింతలతో గంతులేశారు. 25 సంవత్సరాల క్రితం ఆడిన క్రికెట్ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం ద్వారా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇదేవిధంగా క్రికెట్ పోటీలు నిర్వహించాలన్న ఆలోచనకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ పోటీలలో పూర్వ విద్యార్థులు ఐలావజ్జల శేషు, భక్తవత్సలరెడ్డి, రావూరు గోవర్ధన్ రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడు యోగాంధ్ర మండల స్థాయి శిక్షణ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎంఓటీల ద్వారా టిఓటిలకు, శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో, వెలుగు, విద్యాశాఖ, కార్యాలయాలలో మూడు బ్యాచ్లుగా శిక్షణ ఇవ్వబడుతుందని ఎంపీడీవో ప్రసన్న కుమారి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. ఎంపీడీవో సమావేశం మందిరంలో ఉదయం 11 గంటలకు జరిగే శిక్షణకు డిజిటల్ అసిస్టెంట్ మినహాయించి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, అందరూ మండల స్థాయి అధికారులు, (మండల వ్యవసాయ అధికారి, ఏఈ హౌసింగ్, ఏఈఈ ఇరిగేషన్, శిక్షణకు హాజరవాలన్నారు. అలాగే ఉదయం 11 గంటలకు వెలుగు కార్యాలయం లో జరిగే శిక్షణకు వీఓఏలు, సీసీలు, ఏపీఎం, ఉపాధి హామీ పథకం సిబ్బంది ఎఫ్ఏలు, టిఏలు, ఏపీవో, హాజరవ్వాలన్నారు. అలాగే ఉదయం 11 గంటలకు మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగే శిక్షణకు అంగనవాడి వర్కర్లు, సూపర్వైజర్స్, ఎంఈఓలు కార్యాలయం సిబ్బంది. హాజరు కావాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమాన్ని మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంట రైల్వే మిక్సర్ హై స్కూల్ తెలుగు మీడియం 1999-2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాటి పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. బాబు రెడ్డి మాస్టర్, దేవదాస్ మాస్టర్, ప్రసాద్ మాస్టర్, ఝాన్సీ టీచర్, మల్లేశ్వరి బాయ్ టీచర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకుల రుణం తీర్చుకోలేనిదని నేడు ఉన్నత స్థాయిలో ఉండటానికి అధ్యాపకులు విద్యాబుద్ధులు నేర్పించి ఇంతటివారిని చేశారని కొనియాడారు.

# డీలర్లు బాధ్యతగా పనిచేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని చౌకదుణాల డీలర్లు బాధ్యతగా పనివేయాలని తహసీల్దార్ సుభద్ర పేర్కొన్నారు. ఆమె సోమవారు తన కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుకాణాలు సక్రమంగా నిర్వహిస్తూ కార్డుదారులకు సకాలంలో నిత్యవసర సరుకులు అందించాలన్నారు. డీడీలు సకాలంలో చెల్లించాలన్నారు. 15 రోజులపాటు కార్డు దారులకు సరుకులు ఇవ్వాలన్నారు. గ్రామంలో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎండియు వాహనాలను, ఆపరేటర్లను రద్దుచేసి తిరిగి పాత విధానానేన పునరుద్ధరిం చిందని డీలర్లు జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు వుంటే తన దృష్టికి తెచ్చి పరిష్కరిం చుకోవాలన్నారు. ఈసమా వేశంలో డిప్యూటి తహసీల్దార్ షాజియా, డీలర్లు పాల్గొన్నారు.

# ప్రతిభ పురస్కారాలకు కావలి ఎమ్మెల్యేకి ఆహ్వానం



**కావలి, మేజర్‌న్యూస్ :** మే నెల 31వ తేదీన ఉదయం నెల్లూరు టౌన్ హాల్ నందు నూర్ భాషా ప్రతిభ ప్రోత్సహకాల బహుమతుల కార్యక్రమానికి నూర్ భాషా సంఘం సోదరీ, సోదరీమణులు సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని వారి స్వగృహానికి వెళ్లి ఆహ్వాన పత్రికతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, హాజరవుతారని వారు తెలిపారు. నూర్ భాషా సంఘానికి సంబంధించిన సోదరి, సోదరమణులు అత్యధికంగా ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా జిల్లా అధ్యక్షులు షేక్ సలీం గౌరవాధ్యక్షులు మహబూబ్ బాషా ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్ కావలి మండల అధ్యక్షులు ఖలీల్ మీడియా ప్రతినిధి షాన్వాజ్, షేక్ గౌస్, షేక్. మస్తాన్, టీడీపీ నాయకులు షేక్ హజరత్, షేక్ ఖాజావలి షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయింపు

▸ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వైసీపీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బలాయించడం ఎక్కువైపోయిందని ఆ క్రమంలోనే నెల్లూరు జిల్లాలోనే మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని అరెస్టు చేయడం కూటమి ప్రభుత్వం వేధింపులకు పరాకాష్ట ఉందని తెలిపారు. అక్రమ కేసులో అరెస్టు చేయడాన్ని కావలి మాజీ ఎమ్మెల్యే రామ్‌రెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో బలమైన నాయకుల్ని లక్ష్యంగా చేసుకొని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెడ్బ్యాక్ అనే పేరుతో తమపాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఎలాంటి అక్రమాలు లేదని మైనింగ్ శాఖ జాయింట్ ఇన్స్పెక్షన్‌లో తేలినప్పటికీ కక్షపూరితంగా మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డిని ఈ కేసులో తప్పుడు సెక్షన్లు కలిపి అరెస్టు చేశారని తెలిపారు. ప్రశ్నించే గొంతులను ఇలా అరెస్టులతో అనగ దొక్కటం ఎంతవరకు సమంజసమని.. ప్రతి విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఎన్ని కేసులు వైసీపీ నాయకులపై కార్యకర్తలపై పెట్టిన భయపడే ప్రసక్తే లేదని ప్రశ్నిస్తూనే ఉంటామని, అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# పూడిక తీత పనులు పరిశీలించిన హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుద్ధ్య పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 46వ వార్డులోని ట్రంక్ రోడ్డు వద్ద జరుగుతున్న పూడికతీత కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. ఎప్పటినుండో రాంపులు వలన పూడికతీతకు అణువుగా లేని కాలువలను రాబోయే వర్షాకాలపు సమయంలో నీటిపారుదలకు అణువుగా ఉండేందుకు రాంపులు పగలగొట్టి పూడికతీత కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ విభాగం వారు చేపట్టినారు.

# మేకపాటి పరామర్శ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దిలావర్బావి వీధికి చెందిన దాదాబాయ్ ఆనారోగ్యంతో బాధపడ తుండడంతో సోమవారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా దాదాబాయ్ ఇంటికెళ్లిన మేకపాటి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆధైర్యపడవద్దని, తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ముర్తు జాహుస్సేన్, నాయకులు మాబాషా, తాహెర్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన సమయంలోపు ఫిర్యాదులకు పరిష్కారాలు అందించండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులకు నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలను అందించాలని కమిషనర్ వై.ఓ నందన్ అన్ని విభాగాల అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులకు వివిధ కారణాలతో బ్యాంకుల నుంచి రుణాలు అందలేదని, వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వారికి మంజూరు చేసిన గృహాలను అర్హులైన ఇతరులకు మంజూరు చేయనున్నామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ఇంకా పూర్తికాని నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంభందించి రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణం, సివిల్ వర్కులు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను అందుకున్నామని తెలిపారు. రెవెన్యూ విభాగం నుంచి అసెస్మెంట్ మార్పులు, నూతన ఇంటిపన్ను దరఖాస్తులు, ఇంటి పన్నులో మార్పులు తదితర అంశాలపై ఫిర్యాదులను అందుకున్నామని తెలిపారు. నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. వర్షాకాలానికి సంబంధించి అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, వర్షపు నీరు డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ 6, హౌసింగ్ 27, టౌన్ ప్లానింగ్ 12, రెవెన్యూ 10, పబ్లిక్ హెల్త్ 3, ఆప్కాస్ 4, అకౌంట్ సెక్షన్ 4, మొత్తం 66 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ హిమబిందు, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఎం సమైక్యతా యాత్రలు ప్రారంభం




- ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు దేశ ప్రజలలో సమైక్యతను పెంపొందించాలి
- పహల్గాం దాడులలో చనిపోయిన మృతులకు, వీర జవాన్లకు నివాళులు అర్పించిన సీపీఎం
- రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రదాడులకు మతం రంగు పులుమడం సరైనది కాదు
- పహల్గాం దాడులకు పాల్పడిన తీవ్రవాదులను నేటికీ పట్టుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యం
- యుద్ధం వల్ల సాధించిన ఫలితాలను పార్లమెంటు సమావేశాలు నిర్వహించి దేశ ప్రజలకు వివరించాలి
- దేశ విధానాలను ట్రంప్ నిర్ణయించడం విచారకరం

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమైక్యత యాత్రలను సోమవారం ఉదయం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి సీపీఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. సమైక్యత యాత్రల సందర్భంగా నిర్వహించిన సభకు అధ్యక్షత సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యాటక ప్రాంతం పైహల్గం లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది దేశ పౌరులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఫలితంగా ఆ కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని అన్నారు. దేశం యావత్తు తీవ్ర దిగ్భ్రాంతికి ఈ ఘటన వల్ల గురవడం జరిగిందని అన్నారు. ఉగ్రవాద చర్యల వల్ల దేశంలో ఇటువంటి పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు రాజకీయాలకతీతంగా దేశ ప్రజలను ఐక్యం చేసే దిశగా ప్రభుత్వం వ్యవహరించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూరం పేరుతో యుద్ధాన్ని మొదలు పెట్టారని అన్నారు. హఠాత్తుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రంగంలోకి దిగి యుద్ధం నిలిపివేయడం జరిగిందని ప్రకటన చేయడం దేశ ప్రజలందరినీ ఆశ్చర్యపరిచిందని అన్నారు. దాడులకు పాల్పడిన తీవ్రవాదులను నేటికీ ప్రభుత్వం పట్టుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. యుద్ధం వల్ల సాధించిన ప్రయోజనాలను పార్లమెంటుకు, దేశ ప్రజలకు ప్రభుత్వం వివరించాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడి జరిగి దేశం తీవ్రమైన బాధలో ఉంటే దానికి మతం రంగు పులిమే రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి మంత్రులు ప్రకటనలు చేయడం అత్యంత విచారకరమైన చర్య అని అన్నారు. దేశ ప్రజల మధ్య ఐక్యత సాధించాల్సిన పాలకులు మతం పేరుతో విభజన సృష్టించే ప్రకటనలు చేయడం సరైన చర్య కాదని అన్నారు. ఈ వైఖరికి స్వస్తి పలికి దేశ సమగ్రతను సార్వభౌమత్వాన్ని కాపాడే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన సమైక్యత యాత్రలు, స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి మీదుగా శెట్టిగుంట రోడ్డు వరకు జరిగాయి. మధ్యాహ్నం భగత్ సింగ్ కాలనీ నుండి ప్రారంభమైన సమైక్యత యాత్రలు జనార్దన్ రెడ్డి కాలనీ మీదుగా వెంకటేశ్వరపురం సెంటర్ వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి, పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, కత్తి పద్మ, చిరంజీవి, అల్లంపాటి శ్రీనివాసులు, చెంగయ్య, మూలం ప్రసాద్, షేక్ ఫయాజ్, నాయకులు షేక్ చాన్ బాషా, టి.శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీని త్వరితగతిన చేయించుకోండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రజలు హౌస్ హోల్డ్ మ్యాపింగ్ కోసం ఈకేవైసీ తప్పనిసరిగా చేయించు కోవాలని ఎంపీడీఓ అప్పాజీ సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంబంధిత సచివాల్లో సంప్రదించి ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు. లేనిచో భవిష్యత్లో ఎలాంటి ధృవపత్రాలుకాని, ప్రభుత్వ పథకాలు పొందలేరన్నారు. ఈకేవైసీ ప్రక్రియ ముగియక ముందే చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ ఎక్కువ శాతం పెండింగ్ ఉందన్నారు. దాన్ని నూరుశాతం సాధించాలన్నారు.

## మర్రిపాడులో మహానాడు ఏర్పాట్లపై సమీక్ష



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమం పై సోమవారం మర్రిపాడు మండల టీడీపీ శ్రేణులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మర్రిపాడు గ్రామంలోని టీడీపీ మాజీ మండలాధ్యక్షులు శాఖమూరి నారాయణ నివాసంలో ఏర్పాట్లపై మండలాధ్యక్షులు దేవరాల గంగాధర్ యాదవ్ నాయకులతో సమావేశమయ్యారు. పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయన ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ మండలాధ్యక్షులు నారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, తాతి రెడ్డి వీరారెడ్డిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇరువురు మండలాధ్యక్షులను సన్మానించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి భూమా నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## గుర్రప్ప స్వామికి సోమవారపు ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడుమూరు నుండి వేంచేసి ఉన్న శ్రీ గురప్ప స్వామి శ్రీ అంకాలమ్మ శ్రీ నాగవరపు అమ్మ దేవతలకు సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేకంగా అభిషేకములు జరిపించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకుని స్వామివారిని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు.

## అమ్మవారి కల్యాణంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ కామాక్షి తాయి అమ్మవారి సేవలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి గడిపారు. కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి బుచ్చిరెడ్డిపాళెం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి శ్రీ కామాక్షితాయి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించనున్న కేంద్ర సర్వే బృందం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని సైదాపురం, అనంతమడుగు, ఊటుకూరు, కలిచేడు గ్రామ పంచాయతీల నందు సోమవారం జరిగిన జల జీవన మిషన్ పనులు, పీఎంఏజీవై హౌసింగ్ పనులు ద్వారా జరిగిన అభివృద్ధిను సర్వే చేయుట గురించి మద్రాస్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి రీసెర్చ్ స్కాలర్స్ పాపయ్య, ఆతిర సైదాపురం మండలానికి రావడం జరిగిందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. ఈ సర్వే కార్యక్రమం సైదాపురం మండలంలో రెండు రోజులు పాటు జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు. జల జీవన్ మిషన్ సర్వే కార్యక్రమానికి గాను గ్రాడ్యుయేట్స్‌కి శిక్షణ ఇచ్చుటకు గాను రీసెర్చ్ స్కాలర్స్, ఆర్‌డబ్ల్యు డిఈ మోహన్ రావు, ఎంపీడీఓ శివకుమార్, ఆర్‌డబ్ల్యూ ఏఈ, హౌసింగ్ ఏఈ, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది ఇదితరులు పాల్గొనారు.

# విద్యుత్‌కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి : యుఈఈయు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్ (యుఈఈయు) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరులోని చెర్లోరమణారెడ్డి భవన్‌లో యుఈఈయు ఆత్మకూరు డివిజన్ 3వ మహాసభలను నిర్వహించారు. యుఈఈయు కార్యదర్శి జాకీర్ హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు వి.సుధాకర్‌రావు, సిఐటియు మండల అధ్యక్షుడు ఏ.నాగయ్య, జిల్లా కౌలురైతుసంఘ నాయకుడు జి.లక్ష్మిపతి, సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్, సిఐటియు మండల ఉపాధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, యుఈఈయు నెల్లూరు రూరల్ డివిజన్ కార్యదర్శి పి.పెంచల వరప్రసాద్, టౌన్ డివిజన్ కార్యదర్శి నాగయ్య, రాష్ట్ర నాయకుడు సుమన్, జెఎల్‌ఎంగ్రేడ్2 నాయకులు సునీల్, ప్రసన్న, కోవూరు డివిజన్ గౌరవాధ్యక్షుడు మస్తానయ్య, నెల్లూరు టౌన్‌డివిజన్ అధ్యక్షుడు లక్ష్మిపతి తదితరులు కార్మికుల సమస్యలు, కోర్కెలు, డిమాండ్ల గురించి ప్రసంగించారు. గ్రేడ్2 జెఎల్‌ఎంలుగా పనిచేస్తున్న వారికి ఏపిఎస్‌పిడిసిఎల్ రూల్స్ వర్తింపజేసి ఏసిఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని వారు కోరారు. ఈ మహాసభలకు యుఈఈయు రాష్ట్ర నాయకుడు కొండమూరు హజరత్తయ్య, ఆత్మకూరు డివిజన్ అధ్యక్షుడు ఎస్.విజయ రామిరెడ్డిలు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా యుఈఈయు డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డివిజన్ గౌరవాధ్యక్షుడుగా జివి.శివ ప్రసాద్, వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా కొండమూరు హజరత్తయ్య, డివిజన్ అధ్యక్షుడుగా సి.హెచ్. ఓంకారం, ప్రధానకార్యదర్శిగా ఎస్.విజయ రామిరెడ్డి, కోశాధికారిగా షేక్ మస్తాన్, మహిళా కార్యదర్శిగా కె.శాంతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సి.హెచ్.నరశింహారెడ్డి, ప్రచారకార్యదర్శిగా వై.రమణారెడ్డి, సహాయకార్యదర్శులుగా ఎన్.చిన బాబు, ప్రభాకర్, పి.హరి, ఏ.మహేష్, ఎం.ప్రతాప్, ఉపాధ్యక్షులుగా పి.విజయ, హరీష్, టి.పెంచలరావు, అంకయ్య, కె.ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చొరవతో రెండో పంటకు నోచుకున్న రామచంద్రపురం





▶▶ రామచంద్రపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు 16 గంటల విద్యుత్ సరఫరాకు సమ్మతించిన అధికారులు

▶▶ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రామచంద్రపురం రైతులు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రోజుకు 9 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యే రామచంద్రపురం గ్రామంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో ట్రాన్స్ కో అధికారులు 16 గంటలకు పెంచారు. వివరాల్లోకి వెళ్తే రామచంద్రపురం వాసులు 150 ఎకరాలకు పైగా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వరి సాగు చేస్తుంటారు. చాలీ చాలని విద్యుత్ సరఫరాతో పంటకు సరిపడా నీళ్లు అందక ఏడాదికి ఒక్క పంట మాత్రమే పండించుకునే వారు. ఎండకాలం నీటి అవసరం ఎక్కువ కాబట్టి రెండో పంట వేసే సాహసం చేసే వారు కాదు.గత పాలకులకు చెప్పుకున్నా ఎవరూ స్పందించలేదు. తాము ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య గురించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రామచంద్రపురం రామచంద్రపురం వాసులు మొర పెట్టుకున్నారు. ఆమె వెంటనే స్పంది విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రామచంద్రాపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు 16 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రయత్నాలు ఫలించి రామచంద్రపురం గ్రామానికి 16 గంటల విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి వచ్చింది. దీంతో వారికీ రెండో పంట వేసుకునేందుకు మార్గం సుగుమమైంది.

ఈ సందర్బంగా రామాచంద్రపురం రైతులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అభినందించారు. విద్యుత్ సరఫరా వ్యవధి పెంచి తమకు రెండో పంటకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ని నెల్లూరులోని ఆమె నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతోపాటు ఏపీఎస్పీడీసీ ఈఈ రమేష్ చౌదరి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్ శివారెడ్డి, బుచ్చి పట్టణ 20 వ వార్డు కౌన్సిలర్ కత్తి శ్రీదేవి, బుచ్చి అర్బన్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గుత్త శ్రీనివాసులు, బెజవాడ జగదీష్, ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షులు పవన్ కుమార్ రెడ్డి, టీడీపీ నాయకులు కోడూరుకమలాకర్ రెడ్డి, మోర్ల మురళి, కత్తి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేపు మర్రిపాడులో జేవీవీ ఆధ్వర్యంలో సంతాపసభ

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో బుధవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహిస్తున్నట్లు జేవీవీ జిల్లా ఉపాధ్యక్షులు కొక్కంటి పోలయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవిజ్ఞానవేదిక వ్యవస్థాపకులు, సారా, అక్షరాస్యత తదితర ఉద్యమాల రూపకర్త డాక్టర్ విజయకుమార్ పదవ వర్ధంతి సందర్భంగా ఈ సంతాప సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన సంతాప సభలను జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కావున మర్రిపాడులో జరిగే ఈ సంతాప సభకు జనవిజ్ఞానవేదిక సభ్యులతో పాటుగా అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పోలయ్య కోరారు.



## ఆత్మకూరు పట్టణ టీడీపీ ప్రధానకార్యదర్శిగా తోడేటి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ (పట్టణ) తెలుగుదేశం ప్రధానకార్యదర్శిగా రిటైర్డ్ టీచర్, టీడీపీ బీసీ నాయకుడు తోడేటి వెంకటయ్యను ఎంపికచేశారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడుగా తుమ్మల చంద్రారెడ్డిని ఎంపికచేసిన విషయం తెల్సిందే. కాగా ప్రధానకార్యదర్శిగా బలహీనవర్గాలకు చెందిన తోడేటి వెంకటయ్యయాదవ్‌ను ఎంపికచేస్తూ రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిర్ణయించారు. తనను ఎంపికచేసిన మంత్రి రామనారాయణరెడ్డికి వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. తాను తనవంతుగా పార్టీ బలోపేతానికి, పార్టీ పటిష్టతకు కృషిచేస్తానని, పార్టీ పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తానని వెంకటయ్య ఈసందర్భంగా పేర్కొన్నారు.

## అక్రమాలు చేశారు కాబట్టే.. అరెస్టు అయ్యారు..

- టీడీపీ నాయకులు తిన్నెల పూడి సిద్దు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అక్రమాలు చేశారు కాబట్టి రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ కావడం జరిగిందని ఇది ఏమాత్రం రాజకీయ కక్షతో చూడాల్సిన అవసరం లేదని పంటపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు తిన్నెలపూడి సిద్దు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అక్రమ మైనింగ్ విషయంలో తప్పు చేయకపోతే ఎందుకు రెండు నెలల పాటు అజ్ఞాతంలో ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఆయన మంత్రిగా పనిచేసినప్పుడు ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు ఇబ్బంది పడినారని ఆ పాపమే నేడు శాపమై జైలుకు చేరుకున్నారని ఆయన విమర్శించారు. చట్టం విషయంలో అందరూ సమానమే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.

## తోడేటిని సన్మానించిన అభిమానులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తోడేటి వెంకటయ్యను పలువురు పార్టీ నాయకులు, అభిమానులు అభినందించారు. టీడీపీ నాయకులు షేక్ హయత్‌బాషా, గోరీ షబ్బీర్‌లు వెంకటయ్యను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. వెంకటయ్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో టీడీపీ బలోపేతానికి కృషిచేయాలని, కార్యకర్తలకు అండగా ఉండాలని, ప్రజాసమస్యలను తెలుసుకొని తనవంతుగా పరిష్కారానికి కృషి చేయాలని వారు సూచించారు.

## ఆధార్ సీడింగ్ తప్పక చేయించుకోండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సంచిక పట్టణం, గ్రామాల్లో ఆధార్ సీడింగ్, బ్యాంక్ లింకింగ్, ఎన్‌పిసిఐ మ్యాపింగ్ చేయించుకోని పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ అమౌంట్ చెల్లింపు నిలిపివేయడం జరుగుతుందని సూపరింటెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబడుతున్న వివిధ సంక్షేమ పథకాలు, ముఖ్యంగా డైరక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) పథకాల అమలులో భాగంగా ప్రతి లబ్ధిదారుని బ్యాంక్ ఖాతా ఆధార్‌తో ఎన్‌పిసిఐ ద్వారా మ్యాప్ అయ్యి ఉండాలి అని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జిఎస్‌డబ్ల్యూ సిబ్బంది ద్వారా ప్రత్యేక డ్రైవ్ ద్వారా గ్రామ, వార్డు సచివా లయాలలో ఆధార్ బ్యాంక్ లింకింగ్, ఎన్‌పిసిఐ మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. ఐపిపిబి బ్యాంక్ సర్వీసులు ప్రతి గ్రామం, వార్డులో అందుబాటులో ఉన్నాయి. తగిన ఆధారాలతో ఐపిపిబి బ్యాంక్‌ను సంప్రదించి వెంటనే మీ ఆధార్‌ను బ్యాంక్ ఖాతాతో ఎన్‌పిసిఐ మ్యాపర్‌లో సీడ్ చేయించుకోవలసిందిగా తెలిపారు. ఎటువంటి నెఫ్ట్, ఐఎంపిఎస్, యుపిఐ లావాదేవీలు జరగకముందే ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చూడగలరని తెలిపారు. ఎన్‌పిసిఐ మ్యాపింగ్ పూర్తిగా చేయించుకోని పక్షంలో పింఛన్, ఇతర ప్రభుత్వ పథకాల అమౌంట్లు లభించకపోవచ్చు. అందువల్ల వెంటనే ఐపిపిబి బ్యాంక్ ద్వారా ఆధార్-బ్యాంక్ మ్యాపింగ్ పూర్తి చేయించుకోవలెను.

# తాగునీటి కుళాయి పన్నులను విధిగా వసూలు చేయండి

## కమిషనర్ వై.ఓ. నందన్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి పన్నులను విధిగా వసూలు చేయాలని అధికారులు, సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్ విభాగంతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విధులలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని, అలసత్వం వహించరాదని సూచించారు. సచివాలయ పరిధిలోని తాగునీటి కుళాయి కనెక్షన్లు, విద్యుత్ వీధిదీపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనధికార కుళాయిలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని, వాటికి సంబంధించిన చలానాలను సచివాలయాలలోనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ రహమత్ జాని, శేషగిరిరావు, నగరపాలక సంస్థ, హౌసింగ్ విభాగాల అధికారులు, డిఈఈలు, ఏఈలు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా

# మహానాడు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**

చరిత్రలో నిలిచిపోయేలా కడపలో మహానాడును నిర్వహించనున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. కడప వేదికగా ఈనెల 27, 28, 29 జరగనున్న మహానాడు ఏర్పాట్లను సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు టీడీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కడపలో జరిగే ఈ మహానాడుకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మహానాడుకు గొప్ప చారిత్రక నేపథ్యం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహానాడును ఏటా ప్రతిష్టాత్మ కంగా నిర్వహించడం తెలుగుదేశం పార్టీకి, పార్టీ శ్రేణులకు గర్వకారణంగా నిలుస్తోందన్నారు. కడప గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా మహానాడును జయప్రదం చేయడమే తమ లక్ష్యమన్నారు.







కడప వేదికగా మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, మహానాడు సమన్వయ కమిటీ, ఆర్థిక కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. అక్కడే ఉన్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఏర్పాట్లపై చర్చించారు. చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహించాలని ఆయన సూచించారు. - నెల్లూరు, మేజర్‌న్యూస్ :

# అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు చేనేత కార్మికులు

**● మౌళికవసతులు కరువు ● అధునాతన మగ్గాల యోచన మృగ్యం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దశాబ్దాలు గడిచిపోతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ఆత్మకూరు ప్రాంతంలో చేనేత కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదని పలువురు కార్మికులు ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం మగ్గాలున్నవారికి ఏదో ఆర్థిక తాత్కాలిక సాయమందిస్తున్నారే తప్ప తమ వృత్తిని అభివృద్ధి పరిచేలా నేటి ఆధునాతన విధానంలో చేనేత సాగించేలా మరమగ్గాలను సమకూర్చే యోచనే ఏ ప్రభుత్వం చేయడం లేదని వారు వాపోతున్నారు. ఆత్మకూరు తాలూకాలో ఆత్మకూరు, సంగం, పొంగూరు, పోలిరెడ్డిపల్లి, యర్రబల్లి, సంగం, హసనాపురం, ఏఎస్‌పేట, గండువారిపల్లి, కావలియడవల్లి, జమ్మవరం, దూబగుంట, జువ్వలగుంటపల్లి, చందలూరుపాడు తదితర గ్రామాల్లో చేనేత కార్మికులు ఉన్నారు. అయితే అయితే గతంలో లాగా వారు చేనేత వృత్తి సాగిస్తే గిట్టుబాటు ధర లబించడం లేదు. దాంతో చాలామంది వృత్తికి దూరమవుతున్నారు, కాని ఇతర వృత్తుల్లో సాగలేక చాలామంది ఇబ్బందిపడుతున్నారు. వారిలో మగ్గాలున్నవారికి ప్రభుత్వం తాత్కాలిక ఆర్థిక సాయమందించినా ఫలితం లేదని, శాశ్వత ప్రాతిపదికన తాము వృత్తిని సాగించాలంటే తమకు కొంత శిక్షణనిచ్చి ఆధునిక మరమగ్గాలను ప్రభుత్వం సమకూర్చితే తాము వృత్తిద్వారా జీవనోపాధి పొందగలమని, గతంలోలాగా బ్రతుకు సాగించగలమని చెబుతున్నారు. 1975వరకు తమ చేనేత వృత్తి బాగుండేదని, అనంతరం క్రమేణా గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడిందని, తమకు బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కూడా కల్పించలేదని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్‌కాలనీ వాసులు చెబుతున్నారు. చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరిగినా ఆ గిరాకికి తగ్గట్లుగా తాము అధునాతనరీతిలో నేతనేసే పరిస్థితి లేదని, నాటుమగ్గాలపై సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ఆత్మకూరు వీవర్స్‌కాలనీలో పాతికేళ్ళ క్రితం 50కుటుంబాల వారు ప్రభ్వుం అప్పట్లో మంజూరు చేసిన చిన్నపాటి గృహాలు నిర్మించుకున్నామని, కుటుంబాల సంఖ్య 70కు పెరిగినా ప్రభుత్వం నుండి తగిన ఆదరణ లబించలేదని, తమకు పాఠశాల లేదని, అంతర్గత రహదారులు, సైడుకాలువలు లేవని, కాలనీలో ఆక్రమణలు పెరిగిపోయాయయని, తమ వృత్తి గిట్టిబాటు కాక కొందరు వలసవెళ్ళారని చెబుతున్నారు. మగ్గాలున్న వారికి ప్రభుత్వం 24వేల రూపాయల వంతున సాయమందించిందని, కానీ శాశ్వత ప్రతిపదికన మరమగ్గాలు మంజూరు చేయాల్సిన అవసరం అనివార్యమని వారు పేర్కొన్నారు. గతంలో నెల్లూరు పాళెం పంచాయతీలో ఉన్న తమ ఓట్లు మాత్రం ఆత్మకూరు పంచాయతీలో ఉండడంతో అభివృద్ధికి నోచుకోలేదని, అయితే మున్సిపల్ పరిధిలో చేర్చినా తగిన మౌళికవసతులు కల్పించడం లేదని, గృహాలకు మరమ్మత్తులు లేదా కొత్తగా ఇళ్ళు మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు చెబుతున్నారు. తమ కాలనీనుండి రోడ్డు వెంబడి చిన్నారులు ఆత్మకూరు పట్టణంలోకి బడికి వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని, తమ కాలనీలోనే ఒక స్కూలు ఏర్పాటుచేయాలన్న తమ కోరిక కంఠశోషగానే మిగిలిందని వారు పేర్కొన్నారు. పవర్‌లూమ్స్ (విద్యుత్ మగ్గాలు ) మంజూరుకు అనేక దపాలు విన్నపాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదని కూడా వారు ఆవేదనతో చెబుతున్నారు. పాతికేళ్ళకు ముందు నిర్మించిన చిన్నపాటి కాలనీ గృహాలు శిథిలం కాగా వాటి మరమ్మత్తులకు సాయమందించాలని ప్రభుత్వాలకు విన్నపాలు చేసినా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. తమ చేతివృత్తికి ఆధునికత కల్పిస్తే తమ జీవనశైలిమారుతుందని, తగిన ఉపాధి లభిస్తుందని వారు చెబుతున్నారు. పాతికేళ్ళక్రితం ఇచ్చిన గృహాల స్థానే కొత్తగా పక్కాగృహాలు మంజూరు చేయాలని కూడా వారు కోరుతున్నారు. పవర్‌మగ్గాలపై నేతనేసే శిక్షణా కార్యక్రమం తమ కాలనీలోనే ఏర్పాటు చేసి శిక్షణానంతరం సబ్సిడితో పవర్‌లూమ్స్‌ను మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నెల్లూరు, వెంకటగిరిలాగా ఆత్మకూరు ప్రాంతంలో కూడా చేనేత వృత్తిని అభివృద్ధిచేసి తాము జీవనోపాధిపొందేలా ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరి ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.




ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్‌కాలనీలో మగ్గంపై నేతనేస్తున్న మహిళా కార్మికురాలు

# సర్వేపల్లి సమగ్రాభివృద్ధే లక్ష్యం

■ ఏడాదిలో రూ.111.52 కోట్లతో 685 అభివృద్ధి పనులు
■ పొదలకూరు కుట్టుశిక్షణ ప్రారంభోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి వెల్లడి





నెల్లూరు, మేజర్‌న్యూస్ : సర్వేపల్లి సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తాను పని చేస్తున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నా రు. పొదలకూరు సచివాలయం-3లో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.111.52 కోట్లతో 685 అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. రోడ్లు, మంచినీటి పథకాలు, కాలువల పూడికతీత, వైద్యశాలల అభివృద్ధి తదితర పనులు చేయడం జరిగిందన్నారు. గతంలో పంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా వచ్చే నిధులు కూడా దారి మళ్ళించి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా కేంద్రం నిధులను నేరుగా పంచాయతీలకే జమ చేస్తూ స్థానిక సంస్థలను బలోపేతం చేయడం జరుగుతోందన్నారు. గత పాలనలో మూతపడ్డ కార్పొరేషన్లు ఇప్పుడు తిరిగి పని చేయడం ప్రారంభమయ్యాయని, అందులో భాగంగా ఒక పొదలకూరు మండలంలోని 120 మందికి కుట్టుశిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం 583 మందికి శిక్షణ ఇచ్చి, కుట్టుమిషన్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఒక్కో మహిళపై రూ.21,790లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, తహసిల్దార్ శివకృష్ణయ్య, పొదలకూరు టీడీపీ అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంపులూరి అరుణ, తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్‌రెడ్డి, రైతు నాయకులు పెంచల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహానాడు నిర్వహణపై
# నేతలతో ఎంపీ వేమిరెడ్డి భేటీ



నెల్లూరు, మేజర్‌న్యూస్ : కడప మహానాడు ఏర్పాట్లపై నెల్లూరు ఎంపీ, మహానాడు సమన్వయ కమిటీ, ఆర్థిక కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నేతలతో భేటీ అయ్యారు. సోమవారం కడపలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, మంత్రి మండిపల్లి రాంప్రసాద్, విజయభాస్కర్‌రెడ్డి, నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, ఇతర నాయకులు తదితరులతో కలసి మహానాడు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కల్పించాల్సిన వసతులు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై మాట్లాడారు. నెల్లూరు నుంచి వచ్చే వారి కోసం తీసుకోవాల్సిన అంశాలపై మాట్లాడారు. ఎక్కడా ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కూడా ప్రత్యేకంగా మాట్లాడి ఏర్పాట్లపై వివరాలు ఆరా తీశారు.

# ఎస్పీ పీజీఆర్ఎస్‌కు 100 ఫిర్యాదులు

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :



జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్ కార్యక్రమం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లావ్యాప్తంగా 100 ఫిర్యాదులు అందాయి. టౌన్ డీఎస్పీ సింధుప్రియ ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బీ-2 సీఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

● ఉలవపాడు పరిధికి చెందిన మహిళను ఆన్లైన్లో ఒక వ్యక్తి పరిచయమై కిడ్నీ వ్యాధులకు సంబంధించి మందులను విదేశాల నుండి తెప్పించి పూర్తిగా తగ్గిస్తానని నమ్మించి 4 లక్షల 90 వేల రూపాయలు తీసుకొని మందులు ఇవ్వకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని మోసపోయానని విచారించి న్యాయం చేయాలని కోరారు.

● నెల్లూరు టౌన్ పరిధికి చెందినటువంటి వ్యక్తి యొక్క కుమారునికి, పొదలకూరు పరిధికి చెందినటువంటి జరీనా బేగం, ఆమె కుటుంబ సభ్యులు ఓ ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.9 లక్షలు నగదు తీసుకొని మోసం చేశారని, అదేవిధంగా సంతపేట పరిధికి చెందిన వ్యక్తిని హైదరాబాదుకు చెందిన రామ్ కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.3.60 లక్షలు నగదు తీసుకుని మోసం చేశాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

● కలిగిరి పరిధికి చెందిన మహిళను కావలి టౌన్ పరిధికి చెందిన జమీర్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా కలిసి.. ఇప్పుడు పెళ్లి చేసుకోమంటే చేసుకోకుండా చంపుతానని బెదిరిస్తూ ఊర్లో దుష్ప్రచారం చేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

● నవాబ్ పేట పరిధికి చెందిన మహిళను తన భర్త ప్రమాదంలో మరణించినట్లు జనవరి నెలలో తన అత్త ఈశ్వరమ్మ తన ఇద్దరు పిల్లల్ని తన దగ్గర ఉంచుకొని ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు, అడిగితే పిల్లలను చంపుతానని బెదిరిస్తున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.

● చిన్న బజారు పరిధికి చెందిన మహిళ, తన భర్తతో విడాకులు తీసుకుని వేరుగా ఉంటున్నట్లు, అయినా కూడా ఇంతియాజ్ వేధిస్తూ నిన్ను నీ పిల్లలను చంపుతానని బెదిరిస్తున్నట్లు, ప్రాణహాని ఉందని రక్షించాలని కోరారు.

● వేదాయపాలెం పరిధికి చెందిన వృద్ధున్ని తన కుమారుడు ఆస్తి కోసం వేధిస్తూ తన బాగోగులు చూసుకోవడం లేదని, ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, అదేవిధంగా చిన్న బజారు పరిధికి చెందిన వృద్ధుడు పెరాలసిస్‌తో ఇబ్బంది పడుతున్నట్లు తన కుమారుడు తన గురించి అసలు పట్టించుకోవడం లేదని, జీవనం సాగించడం కూడా ఇబ్బందిగా ఉందని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

● టీపీ గూడూరు పరిధికి చెందిన రైతు యొక్క రొయ్యలను, సింగరాయకొండ లోని రొయ్యల ఫ్యాక్టరీకి చెందిన శివరామకృష్ణ అనే అతనికి 12 లక్షలు విలువ గల రొయ్యలను అమ్మగా, నగదు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.

# మహానాడు ఏర్పాట్ల పరిశీలనలో ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : కడపలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నెల్లూరు ఎంపీ, మహానాడు సమన్వయ కమిటీ, ఆర్థిక కమిటీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కడపలో మహానాడు నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను సోమవారం ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. సభా ప్రాంగణంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఏర్పాట్లపై చర్చించారు. ప్రధాన వేదిక వద్ద చేపట్టిన పను లను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. చరిత్రలో నిలిచిపోయేలా మహానాడు నిర్వహించాలని సూచించారు. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక నాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరిశీలనలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, బెజవాడ వంశీరెడ్డి పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కామాక్షితాయి అమ్మవారి కళ్యాణోత్సవం

## పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :



బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కన్నుల పండువగా సాగిన కల్యాణోత్సవానికి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. శివనామస్మరణతో జొన్నవాడ మార్మోగింది. స్వామి అమ్మవార్ల కల్యాణం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్వామివార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. పట్టువస్త్రాలు తలపై పెట్టుకుని స్వామి సన్నిధికి చేరుకున్న ప్రశాంతమ్మ.. ఆలయ ఉత్సవ కమిటీతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రశాంతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వదించి ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జొన్నవాడ ఆలయ సేవా కమిటీ చైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఈవో శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ పెంచలయ్య, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

